COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 31 జనవరి, 2022.

# కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, అంగన్‌వాడీ ఉద్యోగులపై నిర్బంధానికి ఖండన

విజయవాడ ధర్నాచౌక్‌లో పాల్గొనేందుకు జనవరి 30వ తేదీన రాష్ట్రవ్యాపితంగా బయలు దేరిన కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, అంగన్‌వాడీ నాయకులు, కార్యకర్తలపై అన్ని జిల్లాలలోనూ గృహనిర్బంధం విదించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల అధిపతులు కార్మికులను క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని బెదిరిస్తూ మెయిల్స్ పెట్టారు. ఆందోళనల్లో పాల్గొంటే ఉద్యోగంలోంచి తొలగిస్తామని మెమోలు జారీ చేశారు. విద్యుత్ శాఖలో ప్రతి సబ్‌స్టేషన్‌లో శ్రమదానం పెట్టి ప్రతి కాంట్రాక్టు అవుట్‌సోర్సు కార్మికులు పాల్గోవాలని ఆంక్షలు విధించారు. సర్వశిక్ష అభియాన్‌లో పరీక్షల పేరుతో టీచర్లు అంతా స్కూలులో వుండాలని ఒత్తిడి చేశారు. బెదిరిస్తూ మెమోలు, సర్క్యులర్‌లు జారీ చేయడమేగాకుండా ధర్నాకు తరలివస్తున్న అంగన్‌వాడీ మరియు అన్ని శాఖలలోని కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులను గృహనిర్బంధం చేయడం గర్హనీయం. శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తున్న కార్మికులు, ఉద్యోగులపై నిర్బంధానికి పాల్పడడం అప్రజాస్వామికం ప్రభుత్వం తక్షణమే ఈ చర్యలను విరమించుకోవాలి. ప్రతిష్టకు పోకుండా ఆందోళన చేస్తున్న వారితో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అణచివేత చర్యలతో సమస్య మరింత జఠిలమవుతుందని ప్రభుత్వం గుర్తించడం మంచిది.

ఫిబ్రవరి 3వ తేదీ జరిగే ఛలో విజయవాడకు సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతునిస్తోంది.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి